TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana




సంపుటి: సంచిక: ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ గురువారం 21-08-2025 పేజీలు :8 వెల,రూ : 2.00



## పాలవాగు గ్రామస్థుల నెరవేరిన కళ

**-గ్రామానికి ప్రభుత్వ గుర్తింపు కోడ్ వచ్చింది!**

బోథ్,సిరికొండ,ఆగస్టు 20(తెలంగాణా వాణి ప్రతినిధి):

సిరికొండ మండల లోని కుంటాగూడ గ్రామపంచాయతీ కి అనుబంధ గ్రామం పాలవాగు గ్రామానికి ప్రభుత్వ పాఠశాల గుర్తింపు వచ్చింది అని కాంగ్రెస్ నాయకులు,గ్రామ పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.త్వరలో లో అంగన్వాడీ సెంటర్ కూడా రాబోతుంది.గత వారం కింద జిల్లా కలెక్టర్ ని కలిసి సార్ మ ఊరు లో చిన్న పిల్లలు ఉన్నారు కాని చదువు పిస్తా మంటే బడి లేదు సార్ లేదు గతం ఎన్నో సార్లు పాలవాగు గురించి ఎన్నో సార్లు వివిధ దిన పత్రిక లల్లో బడి గోస వచ్చింది కాని గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు మేమున్నాం అని సిరికొండ యువజన సంఘము (యువసేన) స్వంతంగా రేకుల షెడ్డు వేసి ఒక వాలంటీర్ ఏర్పాటు చేసింది అని,ఇచ్చోడా సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శంకర్ నాయక్ సార్ కొన్ని %ి4:18 జూఎ, 20/8/2025ి% ం91 90141 17374: రోజులు బడికి తోడ్పాటు అందిచడం జరిగింది. కాని ప్రభుత్వం తరపున ఏమి స్పందన లేక పోవడం వలన గ్రామస్తులు మరియు సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ-రఘురామ్,రిమ్మ మాజి సర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో సిరికొండ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్,కుంటాగూడ గ్రామ పంచాయతీ ప్రజలు జిల్లా కలెక్టర్ సార్ మాకు పిల్లలు ఉన్నారు కాని బడికి గుర్తింపు లేదు కావున మ ఆదివాసీ గూడాల పై శ్రద్ధ చూపి మాకు పాఠశాల మంజూరు చేయాలనీ అంగన్వాడీ సెంటర్ నెలకొల్పలని మొమోరాండం సమర్పించినము అప్పుడే జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్శి షా పెద్ద మనుసుతో మీకు తొందరగా మీకు మీ గ్రామానికి ప్రభుత్వ పరంగా గుర్తింపు కోడ్ తెప్పించి మీకు పాఠశాల వచ్చేటట్టు హామీ ఇచ్చారు.ఇచ్చినా 15 రోజుల లో మాకు బుధవారం రోజు ప్రభుత్వ గుర్తింపు కోడ్ మీ ఊరికి వచ్చింది అని ఆనందకర విషయం అధికారులు ద్వారా చేరావేసినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములు సిరికొండ మండలం పాలవాగు తరపున తెలిపారు.

## మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




బోథ్,ఆగస్టు 20(తెలంగాణా వాణి ప్రతినిధి):

సెప్టెంబర్ 1 వ. తేది న.పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ పిఆర్ టియు రాష్ట్ర శాఖ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే మహా ధర్నా కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను పిఆర్ టియు బోథ్ మండల శాఖ,అధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీ ఆర్టివి ప్రసాద్ మాట్లాడుతూఎన్నికల సమయంలో సీపీఎస్ ను రద్దు చేసి ఒపీఎస్ ను తీసుకస్తామని హామీ ఇవ్వడం జరిగిందని మరి అధికారం లోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని వాపోయారు కావున సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తున్నామని ఈ ధర్నా కార్యక్రమానికి రాష్టం లోని సీపీఎస్ ఉపాధ్యాయులందరు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ధర్నాని ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేస్తదనే నమ్మకం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో పిఆర్ టియు బోథ్ ప్రధాన కార్యదర్శి సంగు స్వామి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పీ లు పాల్గొన్నారుూ

## పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




నిజామాబాద్ ఆగస్టు 20 : (తెలంగాణ వాణి ప్రతినిధి)

నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. ఆర్యనగర్, ప్రగతినగర్, ఖిల్లా రోడ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. విధులకు హాజరైన శానిటేషన్ సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను నిశితంగా పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. డ్రైనేజీలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలని అన్నారు ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ విభాగం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

# ఆలూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష**

**పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం పనుల పరిశీలన**



నిజామాబాద్, ఆగస్టు 20 : (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఆలూరు మండలంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కల్లడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగానే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, గర్భిణీల నమోదు, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. అనంతరం కలెక్టర్ కల్లడి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, టెక్నికల్ విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల హెచ్.ఎం నాగరాజును ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో ఏవైనా కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించారా? అని ఆరా తీశారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం ఉన్న పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ మిగిలి ఉన్నప్పుడే, కొత్త స్టాక్ తెప్పించుకోవాలని ఎరువుల గోడౌన్ నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణ చర్యల గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించేలా చూడాలని, తద్వారా పంచాయతీకి ఆదాయం కూడా సమకూరుతుందని అన్నారు. ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ రమేష్ ను ఆదేశించారు. ఆలూరు లో నూతనంగా చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ ఎం.గంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమచేయకుంటే వాహనం సీజ్

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**




హనుమకొండ ఆగస్టు 20 (తెలంగాణ వాణి టౌన్)

వ్యక్తిగత వాహనాలపై పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లు వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు.ఈ పెండింగ్ చలాన్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడార్ఘు లిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు,రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపతున్నారు. దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదారులపై ఆఫ్‌ల్కెన్, ఆన్‌ల్కెన్ విధానంలో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతుంది. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండిరంగ్‌లో వుందగా, వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహనదారులు చెల్లించాల్సి వుంది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని. ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పెండిరగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని. పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిరగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి వుంటుందని. ఇకపై ఎవరైన పెండిరగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని, కావున వాహనదారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.



## పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

**రైతులు ఆందోళన చెందవద్దు**

**యాజమాన్య పద్ధతులు పాటించి.. ఎరువులు వినియోగించాలి**

**జిల్లాలో ఎరువుల కొరత లేదు**

**వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి..**

**రైతులకు సేవలందించాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

రాజన్న సిరిసిల్ల, తెలంగాణవాణి

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితరు అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ వాణి
గురువారం 21-08- 2025

## జాతీయ పురస్కారానికి ఎంపికైన రక్త దాతలు

ఎల్లారెడ్డి ఆగస్టు 20 తెలంగాణ వాణి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటరమణ%ౌ% తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా పలుమార్లు రక్తదానం చేసినందుకు గాను వీరికి ఐవిఎఫ్ జాతీయ పురస్కారాన్ని 19 వ తేదీ మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హెూటల్ ది అశోక్ లో అందుకోవడం జరుగుతుందని అని వారు తెలిపారు..ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కమిటీ ఏర్పాటు

కామారెడ్డి ఆగస్టు 20 తెలంగాణ వాణి ప్రతినిధి



భీమార్మి రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఆదేశాల మేరకు, నిజామాబాద్ బీమార్మి జిల్లా ఇంచార్జ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు టి.ఎన్ రమేష్ రావణ్ జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బత్తిని గంగాధర్, (బాన్సువాడ నియోజకవర్గం), జిల్లా ఉపాధ్యక్షులుగా, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జిగా, మేకల సాయిలు ,(పాత బాన్సువాడ) జిల్లా కార్యదర్శిగా, గడ్డం విజయ్ జుక్కల్ నియోజకవర్గం ఇన్చార్జిగా (జుక్కల్ నియోజకవర్గం), జిల్లా సంయుక్త కార్యదర్శిగా పవర్ కిషన్ (ఎల్లారెడ్డి నియోజకవర్గం), జిల్లా కమిటీ సభ్యులుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా జగ్గ సాయిలు, (ఎల్లారెడ్డి పట్టణం), జిల్లా కమిటీ సభ్యులుగా, కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా గణేష్ ను నియమించడం జరిగినదానీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ రావణ్ మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో 85% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బీమార్మిని బలపరచాలని కోరడం జరిగింది.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఎల్లారెడ్డి ఆగస్టు 20 తెలంగాణ వాణి ప్రతినిధి



ఎల్లారెడ్డి నియోజకవర్గం, లింగంపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదన్ మోహన్ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చూడని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేవలం 20 నెలల్లోనే సాధ్యమైంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ నియోజకవర్గంలో భాగస్వాములు కావాలని, ప్రజల సేవలో మదన్ మోహన్ తో కలిసి పనిచేయాలని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ రఫీయుద్దీన్, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం యాదవ్, సంగయ్య, దేవేందర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారి

బోథ్,ఆగస్టు, 20(తెలంగాణా వాణి ప్రతినిధి):



అధిక వర్ష ప్రభావం వల్ల బోథ్ మండలంలోని మర్లపల్లి,బాబేర గ్రామాల్లో పంటలు నష్టపోయిన రైతుల పొలాల్లో కి వెళ్లి పంట నష్టాన్ని ఆన్లైన్లో నమోదు చేసిన వ్యవసాయ విస్తరణ అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి,రైతులు పంట నష్టపోయింది అంటే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాలి అని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలిపారు.

## ప్రపంచ దోమల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ

నిజామాబాద్ ఆగస్టు 20: (తెలంగాణ వాణి ప్రతినిధి)




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీని బుధవారం నిజామాబాద్ పట్టణంలోని స్థానిక దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారంరాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన డెంగీ మలేరియా ఫైలేరియా చికెన్ గున్యా మెదడు వాపు లాంటి వ్యాధుల్ని నివారించాలని ప్రధానంగా డెంగీ ప్రభలంగా వ్యాపించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతి గృహంలో అవగాహన కలిగించి ప్రజలందరినీ చైతన్యం చేయాలని కోరారు. జ్వర సర్వేను ఆంటీ లార్వా చర్యలను డెంగీ పాజిటివ్ వచ్చిన గృహం చుట్టూ 50 ఇళ్ల వరకు పైరిత్రం స్ప్రే చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు హజ్మతున్నీసా బేగం, శిఖరా, డిప్యూటీ డేమో నాగలక్ష్మి, హెచ్ ఇ ఓ లు నటరాజ్ గోవర్ధన్ లింబా రెడ్డి శంకర్ పర్యవేక్షణ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ చేసిన ఫెర్టిలైజర్ షాపు యజమానుల లైసెన్స్ రద్దు చేయాలి

**ప్రభుత్వం రైతులకు యూరియా సకాలంలో అందించాలి**

**రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆగస్టు 20:

సిద్దిపేట జిల్లాలో రైతులకు యూరియా ఇవ్వకుండా బ్లాకులో అమ్ముతున్న షాపు యజమానుల లైసెన్సులు రద్దు చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు ఈరోజు కొమురవెల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బద్దిపడగా కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సరిపోను అందించడంలో వివక్ష చూపుతున్నారని రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతుల్ని వ్యవసాయం పట్ల విరక్తి వచ్చేలాగా చేస్తూ వ్యవసాయ రంగంలో కూడా కార్పోరేటీకరణ కోసం ప్రయత్నం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రంలోని రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద కేంద్రం రాష్ట్రం మీద ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకొని కేంద్రం పైన ఒత్తిడి తీసుకువచ్చి యూరియాను జిల్లాలోని లైసెన్స్ పొందిన అన్ని ఫెర్టిలైజర్ షాపులలో అందుబాటులో ఉంచి రైతులకు అందించాలని ఆయన అన్నారు రికార్డులలో యూరియా సరిపోను ఉన్నదని ప్రభుత్వ అధికారులు చెప్తున్నారు కానీ రైతులకు అందించడంలో పూర్తిగా విఫలమైనారని ఆయన అన్నారు యూరియా సకాలంలో అందకుండా పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు షాప్ యజమానులు రైతులకు యూరియాతోపాటు రైతులకు అవసరము లేని వాటిని లింకు పెట్టి ఇవ్వడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్ మండల నాయకులు తేలు ఇస్తారి తాడూరు మల్లేశం బక్కెల్లి బాలకిషన్ బోడిగం రాంరెడ్డి కర్రెల ఎల్లయ్య మలకని కనకయ్య బోయిని మల్లేశం ఎండి గోరిమియా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, ఆగస్టు 20 (తెలంగాణ వాణి):

దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతిని సందర్భంగా ఆయన దేశానికి అందించిన ఎనలేని సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రాజు,టిపిసిసి సభ్యులు రఘునాథ రెడ్డి కొనియాడారు. రామకృష్ణాపూర్ పట్టణ రాజీవ్ చౌక్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు యువతకు ఓటు హక్కు 21 నుండి 18 సం" వరకు ప్రజాస్వామ్యంలో చేర్చారు. టెలికం విద్యా వ్యవసాయ సెక్టర్లో విప్లవాత్మకమైన మార్పులు చేశారని అన్నారు. దేశంలో పేద ప్రజలు ఉండదనే ఉద్దేశ్యంతో గరీభ్ హటావో నినాదంతో పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల, రైతులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అకాల వర్షం కారణంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ సిబ్బందితో పరిసర ప్రాంతంలోని కల్వర్టు, కాలువలు, కుంటలు ముప్పు ప్రాంతాలలో నివసించే ప్రజలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టామని అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జంగం కళ,గాండ్ల సమ్మయ్య,శ్యామ్ గౌడ్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

**'డోపమ్స్' పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్, ఇతర అనుమానితుల గుర్తింపు**

**జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి**



నిజామాబాద్, ఆగస్టు 20 : (తెలంగాణ వాణి ప్రతినిధి)

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కాగా, 'డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్)' పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు. ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**అవాంఛనీయ ఘటనలు తావులేకుండా**

**గట్టి బందోబస్తు : సీ.పీ సాయి చైతన్య**

**మంటపాల వద్ద సీ.సీ కెమెరాలు**

**ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు**



నిజామాబాద్, ఆగస్టు 20 :(తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. కాగా, వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాలవ్య, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవి బాబు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రోడ్లపై ఏరులై పారుతున్న డ్రైనేజీ నీళ్లు

**ప్రమాదాలకు నిలయంగా మారిన కొమురవెల్లి**

**మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద**

కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆగస్టు 20

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రోడ్లు గుంతలు పడి డ్రైనేజీ నుండి వాటర్ రోడ్లపై ప్రవహిస్తున్నాయని మహిళా సంఘం ఐద్వ జిల్లా కార్యదర్శి అత్తిని శారద అన్నారు ఈరోజు మహిళా సంఘం బృందంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ జాతరలో నీ రోడ్లపై డ్రైనేజీ వాటర్ పారుతుండడంతో ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొన్నది వాహనదారులు ఆ రోడ్ల వెంబడి పోతుంటే ప్రాణాలు అరచేతుల పెట్టుకొని పయనిస్తున్నారని ప్రమాదాలకు నిలయంగా మారినవి చాలామంది ప్రయాణికులు మరియు భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ వాటర్ పైకి రాకుండా చేసి రోడ్లపై పడిన గుంత లను పూడ్చాలని ఆమె డిమాండ్ చేశారు

# "డిజిటల్ మీడియాకు చట్టబద్ధత చేయాలి!"

**"ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్, సబ్సిడీ లోన్ ఇవ్వాలి!"**

**"హక్కుల సాధన కోసం త్వరలో భవిష్యత్ కార్యాచరణ!"**

**" జనగామ జిల్లా అధ్యక్షులుగా**

**ఎడమ శంకర్,ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ఎన్నిక!"**

**కె రాజేంద్ర ప్రసాద్‌డి ఎం జె యు రాష్ట్ర అధ్యక్షులు**



జనగామ:ఆగస్టు 20(తెలంగాణ వాణి ప్రతినిధి)

డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు నడవాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.బుధవారం జనగామలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు ప్రధాన మీడియాలో పనిచేసిన జర్నలిస్టులు నేడు డిజిటల్ మీడియాలో ఉంటూ,ఇండిపెండెంట్ జర్నలిస్టుగా పని చేస్తున్నారని తెలిపారు. స్వతంత్ర జర్నలిస్టు సామాన్యుల స్వరంగా ఉంటూ,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ నిరంతరం జనహితం కోసం పనిచేస్తున్నారని,అలాంటి డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.డిజిటల్ మీడియాకు చట్టబద్ధత చేయాలని,ప్రతి ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు,సబ్సిడీ రుణం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.త్వరలోనే ప్రజాభవన్ కు వెళ్లి,డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తామని,జర్నలిస్టుల హక్కుల సాధనలో భాగంగా త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.సోషల్ మీడియాను తమ పార్టీ కార్యకర్తల ధ్వారా,వెకిలికూతలు,లేకి రాతలు రాయిస్తూ,తమ స్వార్థం కోసం సోషల్ మీడియాను తమ భ్రష్ట రాజకీయ కార్యక్రమాలకు వాడుకుంటూ, నిజాయితీగా ప్రజల కోసం విలువలతో పనిచేస్తున్న జర్నలిస్టులను వివిధ రాజకీయ పార్టీల నాయకులు అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం రాజేంద్రప్రసాద్ సమక్షంలో బైరబోయిన వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,డిఎంజేయు జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎడమ శంకర్,ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రవి,ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తలసల యుగంధర్, సీనియర్ జర్నలిస్టు సాధం రాజన్న,చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

**ఆదివాసి హననాన్ని**

# కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆపివేయాలి

**అంబేద్కర్ భవన్లో జరిగే బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ.**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు రమేష్ చందర్.**

హన్మకొండ ఆగస్టు 20
(తెలంగాణ వాణి టౌన్)



ములుగు బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాము కూడలి వద్ద ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24న వరంగల్లో అంబేద్కర్ భవన్ ( ఆదివారము ) జరుగుతున్న ఐక్యవేదిక బహిరంగ సభ విజయవంతం చేయుటకు గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు రమేష్ చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత బచావో నాయకులు వెంగళరెడ్డి, ట్రైబల్ జేఏసీ నాయకులు ఉదయసింగ్, పౌరహక్కుల సంఘం నుండి సారంగ పాణి, రాజమహ్మద్, ముంజల బిక్షపతి, ప్రజాసంఘాల జేఏసీ ములుగు చంటి భద్రయ్య,తెలంగాణ ఉద్యమ కారుల వేదిక విజయ్, చాప బాబు ,డీటీఫ్ గుగ్గిళ్ల సాగర్, ఓదెల మురళి, కొండగొర్ల రాజేష్, మొగిలిచర్ల రమేష్, గుండామీద వెంకటేశ్వర్లు, బూతుకూరి రవి తదితరులు మాట్లాడారు. మన దేశ ఆదివాసీ ప్రజలపై , వారి ప్రాంతాలపై, హక్కులపై కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం ,రాష్ట్ర లలో నీ ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, వారి హక్కులను కాల రాస్తు, ఇదేమిటని ప్రశ్నించిన ఆదివాసి ప్రజలపై ,నాయకత్వంపై ఉక్కు పాదం మోపుతూ, వారిని హననం చేస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రహసనం ప్రధానంగా మధ్య భారతంలోని దండకారణ్య ప్రాంతంలో అప్రతిహతంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆదివాసి చట్టాలకు తూట్లు పొడుస్తూ ఆదివాసి జాతి హననాన్ని వ్యతిరేకిస్తూ ,ఆదివాసీ ప్రాంతాల, వారి ప్రాదాల కింద ఉన్నటువంటి లక్షల ,కోట్ల కనిజ సంపదను దోచుకెళుతున్న పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేకంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు, జాతీయస్థాయిలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నిర్మాణం కావడం జరిగింది. ఈ వేదిక ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని హనుమకొండ అంబేద్కర్ భవన్లో ఈ నెల 24న జరగబోతున్న వేదిక బహిరంగ సభకు వేలాదిగా ఆదివాసీలు, ఆదివాసి హననానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు బుద్ధి జీవులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

# తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

**జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి :**

**ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాచలం ఆగస్టు 20
(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లు దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పాయింట్ ను తనిఖీ చేసి, ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.అక్కడ విధులలో ఉన్న ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు డిడిఆర్ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని

## భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పాయం



బూర్గంపహాడ్ ఆగస్టు 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)

బూర్గంపాడు మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, భద్రాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మైముద్ ఖాన్, యువజన నియోజవర్గ అధ్యక్షులు పోతు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భిజ్జం వెంకటేశ్వర రెడ్డి నాయకులతో కలిసి సందర్శించి, అధికారులతో మాట్లాడారు మండలంలో ఉన్న యూరియా కొరకపై ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే స్పందించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే రెండు లారీల యూరియా బూర్గంపాడు మండలానికి ప్రత్యేకంగా కేటాయించాలని కోరినట్లు తెలిపారు రైతులు ఎలాంటి అందోళన పడాల్సిన అవసరం లేదని అలాగే నాగినేని ప్రోలు రెడ్డిపాలెంలో యూరియా కొరకు కొత్త కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈ సారి కొంత రైతులు ఎక్కువ యూరియాను వాడటం జరుగుతుందని, ఇతర పంటల వైపు కూడా రైతులు మొగ్గు చూపడంతో కొత్త యూరియా వాడకం ఎక్కువగా అవ్వడం జరిగిందని, అయినప్పటికీ రైతులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులతో మాట్లాడి యూరియాను పంపిస్తామని తెలిపారు

# వినాయక మండపాల ఏర్పాటు

## సమాచారం నమోదు చేసుకోవాలి

**- సిఐ బి రాజేష్ నాయక్.**

డోర్నకల్,ఆగస్టు 20 తెలంగాణ వాణి:-

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని డోర్నకల్ సీఐ రాజేష్ నాయక్ తెలిపారు. ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు.అన్ని వివరాలు మండప నిర్వహకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాల నమోదుకి సంబంధించి ఏవైనా సందేహాలుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని,శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 డయల్ 112 ను సంప్రదించాలని తెలియజేశారు.మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు సామరస్యపూర్వక వాతావరణం లో , శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ కి సహకరించాలని కోరారు. ఇంతకు మునుపు వినాయక మండపం ఏర్పాటు చేసినటువంటి,ఎలాంటి వివాదాస్పదం కాని ప్రదేశంలో మాత్రమే మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని, విద్యుతు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,స్త్రీలకు చిన్నపిల్లలకు ప్రత్యేకమైన క్యూలైన్లు నిర్వహించి వారిని గౌరవించాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల నిర్వాహకులకు సిఐ భూక్య రాజేష్ నాయక్ సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**సోలిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ**

**మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి**



హుజూర్ నగర్ ఆగస్టు 20 తెలంగాణ వాణి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వం అని మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట మండలం సోలిపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లపట్టాల కార్యక్రమంలో పట్టాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగ చేసుకుని ప్రభుత్వానికి కృతజ్ఞత పూర్వకంగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేవారు ప్రభుత్వం నిర్ణయించిన లెక్కల ప్రకారం కట్టుకోవాలని ఇష్టానుసారంగా నిర్మించుకొని ఇబ్బందులు పడోద్దని తెలిపారు. గ్రామ కార్యదర్శి చైతన్య సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు.గోగిరెడ్డి వెంకటరెడ్డి,తవిటి సైదులు,కందుల అశోక్ రెడ్డి బీరువోలు అజిత్ రెడ్డి, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కోలహాలంగా మల్లన్న విగ్రహ శోభయాత్ర.



మొగుళ్ళపల్లి ఆగస్టు 20(తెలంగాణ వాణి ప్రతినిధి)

మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల ఎల్లారెడ్డి పల్లె గ్రామాల యాదవుల కులదైవం మల్లన్న విగ్రహ ప్రతిష్టాపనకు రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామ శివారులోని మల్లన్న దేవుని విగ్రహ ప్రతిష్టాపనకు గత 40 సంవత్సరాల క్రితం నాటి భక్తులు చిన్న గుడితో మల్లన్న విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించేవారు. గత ఐదు సంవత్సరాల నుండి రెండు గ్రామాల ప్రజలు తమ వంతు సహకారాలతో బుధవారం రోజున పెద్ద ఎత్తున మల్లన్న దేవుని విగ్రహ ప్రతిష్టాపనకు పూనుకొని గుడి నిర్మాణంలో రెండు గ్రామాల ప్రజలు భాగస్వాములై విగ్రహ శోభాయాత్ర నిర్వహించారు శుక్ర మరియు శనివారం మూలలో మల్లన్న దేవుని విగ్రహ ఆరాధన పట్నాలు వేసి ఎల్లారెడ్డి పల్లె మరియు పిడిసిల్ల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున మల్లన్న దేవుని ప్రతిష్టాపన చేయడం జరుగుతుంది అని మల్లన్న దేవుని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు బుధవారం ఎల్లారెడ్డిపల్లి మరియు పిడిసిల్ల గ్రామాల్లో మల్లన్న విగ్రహ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పల్లె మరియు పిడిసిల్ల గ్రామాల దేవాలయ కమిటీ మరియు మల్లన్న భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గడిదేసి కాంతయ్య కు గ్లోబల్ హ్యూమన్ పీస్అవార్డ్

జూలూరుపాడు: ఆగస్ట్ 20
( తెలంగాణ వాణి ప్రతినిధి):



మండల పరిధిలోని గుండెపుడి గ్రామ నివాసి అయిన దళిత బిడ్డ సీనియర్ న్యాయవాది గడిదేసి కాంతయ్యను గ్లోబల్ హ్యూమన్ పీస్ అమెరికా వారు అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును ఈనెల 23న చెన్నైలో జరిగే ఒక కార్యక్రమంలో న్యాయవాదికి ప్రధానం చేస్తారు.

**కుటుంబ నేపథ్యం**

గిరిజన గ్రామం గుండెపుడికి చెందిన గడిదేశి తిరపతయ్య దేవకరణ దంపతులకు 1970 సంవత్సరంలో గడిదేశి కాంతయ్య జన్మించారు కుటుంబంలో నాలుగో సంతానమైన కాంతయ్య దళిత బిడ్డగా పుట్టి చదువుకుంటూ తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో ఆసరాగా ఉంటూనే మరోపక్క ఆసుపత్రులలో రోగులకు సేవలను అందిస్తూ తన సొంత గ్రామంలో కూడా ప్రాక్టీస్ పెట్టి రోగులకు ప్రథమ చికిత్సలు అందించారు అంచలంచెలుగా ఎదిగారు.

**చదువు**

జూలూరుపాడు హైస్కూల్లో పదో తరగతి వరకు విద్యను అభ్యసించిన కాంతయ్య ఇంటర్మీడియట్ ను ఖమ్మం జిల్లా ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు ఆ తరువాత రామచంద్ర డిగ్రీ కాలేజ్ కొత్తగూడెంలో డిగ్రీను పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత విద్య కోసం వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి అనంతరం ఖమ్మం లోని మనీర్ కాలేజీలో ఎల్.ఎల్.బి పూర్తి చేసి న్యాయవాదిగా పట్టా పొందారు.

**కక్షి ధారులకు సేవలు.**

న్యాయవాదిగా పట్టా పొందిన అనంతరం కొత్తగూడెం కోర్టులో కక్షిదారులు తరఫున న్యాయం కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ సుమారు 26 సంవత్సరాలు న్యాయవాది వృత్తిలో అనుభవం గడించారు. కొత్తగూడెం పరిసర%తీ% ప్రాంతాల్లో కక్షిదారుల తరపున కోర్టులో మాట్లాడి పలువురికి న్యాయం జరిగేటట్లు చూశారు.ఈ నేపథ్యంలో న్యాయవాది వృత్తిలో అపార అనుభవం గడించిన దళిత బిడ్డను గ్లోబల్ హ్యూమన్ పీస్ అవార్డుకు అమెరికా వారు ఎంపిక చేయడం ద్వారా దళిత బిడ్డ కాంతయ్య గారిని పలువురు అభినందిస్తున్నారు గ్లోబల్ హ్యూమన్ పీస్ అవార్డును ఈనెల 23వ తారీఖున చెన్నైలో జరిగే కార్యక్రమంలో ప్రదానం చేస్తారుకష్టపడి అంచలంచలుగా ఎదిగిన దళిత బిడ్డ కాంతయ్య గారిని అభినందించడంలో మనం కూడా ముందుందాం.

**ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు**

# బ్యాంకర్లు సహకరించాలి




**ఈ ఆర్థిక సంవత్సరంలో**

**రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, తెలంగాణవాణి

వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 నెల వరకు రూ. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.06.2025 వరకు 32.12 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జూలై 1వ తేదీ నుండి జన సురక్ష శిబిరాలు కరీంనగర్ జిల్లాలో ప్రతిగ్రామంలో నిర్వహిస్తున్నారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ప్రతి ఒక్కరు %ూమీమీద్, ౖవీజీద్, ూ్% స్కీమ్‌లలో చేరాలని సూచించారు. జిల్లాలోని సుమారు 2800 మంది మున్సిపల్ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లను ఈ బీమా లో చేర్పించామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న చిరు ఉద్యోగులను ఈ స్కీములలో చేర్పించాలని సూచించారు.జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకులో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు.15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.